Regd No. M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ సంచిక ౫౫

గోలకొండపత్రిక

విడిప్రతిక ఒక అణా

హైదరాబాదు దక్కన్
ఫా. శ. ౧౮౬౪ చిత్రభానుసం॥ర
వైశాఖ శు॥ ౫
సోమవారము
౧౬-౫-౧౯౪౨

మరొక ఫిలిప్పైను దీవిలో జపాను సేనలు దిగుట

ఫ్రాన్సు ప్రధానమంత్రిమారుట జర్మనీ ఒత్తిడి

[illegible]

బర్మా

[illegible]

ఇండియాలో పరిస్థితులు

[illegible]

చైనా

చైనాలో హోనాను, అన్హ్వీ చేకియాంగు, ఈ [illegible] రాష్ట్రములలో పోరాటములుజరిగినవి ప్రతిచోటనుజపాను సేనలప్రయత్నములు భగ్నము చేయబడినవి-

[illegible]

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియావారివిమానాలు [illegible] బ్రిటనులలో జపానువారివశంలోనుండేస్థావరాల పైదాడులను చేయుచు చేయున్నవి.

ఫిలిప్పైనుదీవులు

[illegible]

ఫ్రెంచి ప్రభుత్వపుమార్పు

[illegible]

రష్యా

[illegible]

లిబియా

[illegible]

బల్గేరియా

బల్గేరియాలో క్రొత్తగా ఏర్పడిన మంత్రివర్గములో ప్రధానమంత్రిగారు [illegible]

చైనాపత్రిక సూచన

[illegible]

[illegible]

విజ్ఞాననికేతనము

(స్వా. వి,)

ఖమ్మంమెట్టు ౧౪-౫-౪౨

[illegible]

అధ్యక్షులు శ్రీ సుగ్గల [illegible] గారు, కార్యదర్శులు శ్రీ [illegible] సోముల విశ్వనాథంగార్లు

దీనుదారు ప్రచారము

[illegible]

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర వైశాఖ శు॥ ౫ సోమవారము

విద్యాసభకు పట్టినగతి

అత్రాపుబల్దాజిల్లాలోని పర్కి తాలూకాలో ఏదులాబాదు అనే గ్రామమునకు ప్రజలు ఒక విద్యాసభను చేయదలచిరి. వాడ్ని రోధసంబంధమగు ఆజ్ఞలనుగమనించియే సభకు ఇబ్బందులు లుగకుండా ముందుగానే పై గ్రామస్థులు జాగ్రత్తపడినారు. సభానియమముల ననుసరించి పదిదినాలకు ముందుగానే తాలూకాదారుగారికి తెలుపుకొన్నారు. సభచేయ దలచిన తేది ౨౭ ఖుర్దాదు ౧౩౫౧ ఫ. వారు. గ్రామస్థులు జిల్లాతాలుకాదారుకు తెలుపుకొనిన తేది ౩౭ అర్ది బెహెస్తు. ఈలెక్క ప్రకారము వారు ౧౦ దినాలకు ముందుగానే తెలుపుకొన్నారు. తాలూకాదారుగారికి అవిజ్ఞప్తి వెంటనే చేరినది. వారు ౭౭ అర్ది బెహెస్తునాడే గ్రామస్థులకీ క్రిందివిధముగా జవాబిచ్చినారు.

"అవ్వల్ తాలూకాదారు కచ్చేరీ మతశాఖనుండి విద్యాసభచేయు విషయములో ౨౭ అర్ది బెహెస్తు నాటి విజ్ఞప్తికి జవాబుగా తెలుపుటయేమనగా నీవు టప్పాద్వారా పంపిన పై విజ్ఞప్తి విషయములో పోలీసువారి అభిప్రాయమును కోరియున్నాను. ఇట్టివిజ్ఞప్తినిసభ జరుగుటకు ౧౦ దినాలుముందుగా పంపవలసియుండును. సభా కార్యక్రమముయొక్క ఒకప్రతిని వెంటనే పంపవలెను."

తాలూకాదారుగారి పై ప్రత్యుత్తరములో కొన్ని చిత్రములు కొన్ని అసంగతములు, కొన్ని నియమావళికి విరుద్ధము లంశాలు కానవచ్చుచున్నవి. అత్రాపుబల్దాజిల్లాకు వీరు అవ్వల్ తాలూకాదారులు- వీరికిస్వయముగా పోలీసు అధికారాలుకూడాగలవు. అట్టిచో వీరు పోలీసువారి అభిప్రాయమెందులకు కోరవలెను. సాధారణముగా ఏదైనామతకలహము, అల్లరి, దౌర్జన్యము, శాంతిభంగము కలిగేలక్షణములు కనబడితే పోలీసువారి అభిప్రాయమడిగితే అనుగమ్మును. ఇచ్చట అట్టి సన్నివేశములేమియు కానరావు- విద్యాసభకిట్టి అవాంతరాలు కలుగునని ఎవ్వరున్నూ అనరు- పైగా తాలూకాదారుగారు సెలవిచ్చిన తర్వాత సభలో ఏమన్నీ ఆటంకాలు కలుగకుండా పోలీసువారు చూచుకొనవలసినవారై యుందురు. ఇట్టి విద్యాసభల విషయములో తాలూకాదారుగారికే సొంతఅభిప్రాయము కలవారై యుండవచ్చును. పోలీసువారి అభిప్రాయమునకై వేచియుండవలసిన పనిలేదు.

రెండవ విశేషమేమనగా తాలూకాదారుగారిలేఖపైన "మతశాఖ" అనివ్రాసినారు. దానిక్రిందనే "విద్యాసభాసంబంధములో" అనికూడావ్రాసినారు విద్యను మతశాఖలో చేర్చియుంచి నారేమో! అది వారిపరిపాలన నియమములలోని ఒకయేర్పాటుకావచ్చును.

మూడవ విశేషమేనగా తాలూకాదారుగారు ఒక ఆక్షేపణముచేసినారు- బహిరంగసభను జరుపువిషయములో సభజరుగుటకు ౧౦ దినాలకుముందుగా విజ్ఞప్తిని పంపుకొనవలసి యుండును ఇట్టి దులకు వ్రాసినారో ఊహింపరాలమున- లెక్కచేసిచూడగాసభచేయువారు ౧౦ దినాలముందుగానె తెలుపుకొన్నారు- అయితే బహిరంగసభల నియమాల ననుసరించి సభలుచేయువారు ౧౦ దినాలుముందుగా పంపుకొనవలసిన బాధ్యులుకారు. న్యువస్థితగస్తీ ౫౩ యొక్క స్వరూపమును కొంతమార్చి కొత్తనియమాలుచేసినప్పుడు ఇట్లొకనియమమును నిర్ణయించిరి. "ఆర్థిక వైజ్ఞానిక విద్యాదిసభలను చేయువారు నగరములో మూడుదినాలకు ముందుగాను జిల్లాలలో ౫ దినాలకుముందుగాను తెలుపుకోవలెను" ఈ లెక్క ప్రకారము ౫ దినాలకు బదులుగా ౧౦ దినాలకు ముందుగానే ఏదులాబాదువారు తెలుపుకొన్నారు. అట్లు తెలుపుకొన్నను, తాలూకాదారు ఎందులకో ౧౦ దినాలకుముందుగా ఎందుకు తెలుపలేదు అని ఆక్షేపించినారు-

రానున్న కొత్త రాజ్యాంగమును ప్రకటించిననాడుకూడా హైదరాబాదు ప్రభుత్వమువారుబహిరంగసభల విషయమై ఆటంకములు కలిగించుటలేదని తెలిపియుండిరి- రాజకీయసభలకు మాత్రమే ప్రభుత్వమువారి సెలవు అవసరమని తెలిపియుండిరి. తదితరవైజ్ఞానిక విద్యాసభలుచేయుటకు పూర్వము తెలిపితేచాలును అని ప్రకటించిరి. విద్య అత్యధికముగాలోపించియున్న మనరాష్ట్రములో విద్యాసభలకు అన్నివిధములగు సౌకర్యములను ప్రభుత్వాధికారులు కలిగించుట చాలాఅవసరము. అందులోను అత్రాపుబల్దాజిల్లాలో పాఠశాలలు ఖాల్సాజిల్లాలకన్న చాలాతక్కువగా ఉన్నవని ప్రతీతి.

మావిలేఖకుడు వ్రాసినవార్తయే నిజమగుచో ఈసభావిషయములోనాల్గవ విశేషముకూడా కనబడుచున్నది. సభ జరుగవలసిననాడు తాలూకా పోలీసు అధికారియగు అమీను ఏదులాబాదుకు వెళ్లెనట. వెళ్ళి సభకు సెలవులేదు కావున దీనిని జరుపగూడదు అనిమొదట శాసించెనట. సభఆగిపోయెను. అంతపై అంతలోనే మరల అమీనుగారు తమఅభిప్రాయమును మార్చుకొనిరట. సభను కావలసిన చేసుకొనుడుఅని సెలవుపెట్టెనట. ఈరెండు ఆజ్ఞలును నోటిమాటలుగానే కనబడుచున్నవి. ఎట్లైనను గ్రామస్థులు సభనుజరుపుకొనలేదు. మొదట సభకు సెలవులేదని తర్వాత సెలవిచ్చినానుఅని అమీనుగారనుటలో ఏమర్థము? సెలవిచ్చుటకును నిరాకరించుటకును వారికధికారమున్నదా? లేక తాలూకాదారుగారు వారితో మొదటనిరాకరించి తర్వాత కొంతఆగి సెలవుపెట్టుమని ఆజ్ఞాపించియుండిరా? అదివిస్పష్టముకాలేదు.

ఔరంగాబాదులోను మరొకస్థలములోను ఇదేకాలమందే రెండుసభలకు అధికారులు అనుమతి యియ్యనందున ఆగిపోయెనని పత్రికలలో ప్రకటింపబడెను. పైసభలలో హిందూముస్లింసఖ్యత, ఖాదీప్రచారము, హరిజనోద్ధరణము అను విషయాలనుగురించి చర్చింపదలచినట్లు తెలిపినారు. ఈమూడు ఆక్షేపణీయమగు అంశములుకానేకావు- అయినను ఏకారణమువేతనో వీటికికూడా సెలవుదొరకకపోయెను.

ప్రభుత్వమువారు కావించిననియమాలను ఎ.దులకో అత్రాపుబల్దాజిల్లా అధికారులవంటివారు పాలించుటలేదు. ఒకచిన్నగ్రామములో ఒకచిన్నవిద్యాసభకై యింతటి అష్టకష్టాలుండిన ప్రజలు ఆత్మాభివృద్ధికై చేయుచున్న కృషికి చాలాభంగము కలుగును. వారియుత్సాహము చెడిపోవును. ప్రజలలో అధికారుల చర్యలపై విసుగుజనించును. ఇదంతయు ప్రభుత్వమువారుఅభిలషించునట్టిదికాదు. ప్రభుత్వమువారి దృష్టికి ఇట్టియంశాలను ఎన్నియోమారులు తెచ్చియున్నను లాభములేనందున ఇకముందైనను ఇట్టివి సంభవింపకుండుటకై గట్టిఆజ్ఞలను అధికారులకు అందజేసి ప్రజలకిబ్బందులు లేకుండా చేయుదురని కోరుచున్నాము.

[౫వ పేజీ తరువాయి]

"భారతజాతీయప్రభుత్వమున్ను మంత్రివర్గమున్నూ ఏర్పడునని మీరు మొట్టమొదటమాతో మాట్లాడినప్పుడే చెప్పితిరి. ఇంగ్లాండులోయిప్పుడుమంత్రివర్గమునకు రాజుగారికిఎటువంటిసంబంధమున్నదో అటువంటిసంబంధమే ఇండియాలో కేంద్రప్రభుత్వమునందు మంత్రివర్గమునకున్నూ వైస్రాయిగారికినివుండునని మీరు తనుకె మాతో చెప్పితిరి. ఇండియామంత్రికార్యాలయమును అధినివేశము లమంత్రికార్యాలయముతో కలిపివేసెదరని మీరంటిరి ఇప్పుడుమీరు తెలిపినవిషయములు తనకమీరు తెలిపినవిషయములుకేవలము విరుద్ధముగా వున్నవి-

"అధికసంఖ్యాక బలముగలపక్షము వారుసిరంకుశాధికారులుఅగుటకటక్షించునని మీరిప్పుడువ్రాసితిరి. ఇదివరకెన్నడు మీరిట్లుచెప్పియుండలేదు- మీరి ఆఖరులేఖలో యిట్లువ్రాయుటచాల ఆశ్చర్యకరముగానున్నది-అవసరపరిస్థితిలోమిశ్రమమంత్రివర్గము లేర్పరచకతప్పదు. అప్పుడిచిక్కులు కలిగితినను- దీనినిగురించిమీరిదివరకు మాతో మాటలాడియుండినయెడల మేముతగినపద్ధతులను సూచించియుందుము- మిశ్రమమంత్రివర్గము లేర్పడవలెను- మంత్రివర్గమువారుకలిసిపనిచేయవలెను-అనుసూచనను మేముఅంగీకరింతుము-

"భారతదేశములోని ప్రజలకందరికిని స్వాతంత్ర్యమును ప్రభుత్వాధికారమును లభించవలెనని మేముకోరుచున్నాము గాని కాంగ్రెసుకుమాత్రమే యివిలభించవలెనని మేముకోరుటలేదు- ప్రధాన సమస్యనుపరిష్కరించినపిమ్మట మంత్రివర్గమును గురించి ఆలోచింపవచ్చును-

"బ్రిటిషు ప్రభుత్వమువారు భారతీయులకువశపరచదలచినప్రభుత్వాధికారమునుగురించి మీరు మాతోయివరకుచర్చించియుండలేదు- ఇప్పుడు సాంఘికాదివిషయములనుగురించి ఆలోచించగూడదు- నిజమైనప్రభుత్వాధికారమును ప్రభుత్వమువారుప్రజలకువశపరచియెడలతక్కిన సమస్యలన్నియునులభముగానే పరిష్కారమగును" అని మొదటిసారిమనము కలుసుకున్నప్పుడే మేముమీతో చెప్పియుంటిమి-

"మాలోచీలికలనుకలిగించవలెనన్న దురుద్దేశ్యము బ్రిటిషువారికిలేకపోయినచో దేశములో అన్నిపార్టీలవారికిగూడతప్పకుండ సమాధానము కుదురును-ఇటువంటిసమాధానమునకు అనుకూలముగనున్న ప్రభుత్వమువారు తమమిత్రభేదతంత్రమును వదలకపోవుటమిక్కిలిఆవశ్యకము- ఇప్పుడుగూడ వారు ఈదేశమునువిడిపెట్టిపోవలసినదే. వారు ఈ దేశమును పరిపాలింపగోరుచున్నారే గాని దేశరక్షణమునకుతగినయేర్పాటులను చేయవలెనని వారెంత మాత్రము కోరుటలేదని మేమునిశ్చయించవలసివచ్చినది-దేశరక్షణమే భారతీయులందరికిప్పుడు ప్రధమకర్తవ్యమని ఇండియాలోఅన్ని పార్టీలవారున్నూ దానినమ్ముచున్నారు- ఈ ప్రకరణమునుప్రకటించుచున్నమీరు వార్త మా మొదటిదీర్మానమును మీకు మాకుజరిగినఅన్నిలేఖలనుమేము ప్రకటించుచున్నామని మీకు తెలుపుచున్నాము"

రాజబహద్దుర్ వెంకటరామారెడ్డిగారి పటము

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయములో ఈదినం సోమవారం ౨౦ ఏప్రెల్ తారీఖు సాయంకాలము ౬ గంటలనుండి రాజాపన్నాలాల్ పిట్టిగారు శ్రీరాజాబహద్దరువెంకటరామారెడ్డి ఓ-బి-ఇ-గారి రూపపటముయొక్క ఆవిష్కరణోత్సవమును చేయుచున్నారు- ఆసమయములో శ్రీ రావాడ సర్వోత్తమగారు రెడ్డిగారిజీవితమునుగురించి మాట్లాడుదురు- కవితావినోదాలు, సంగీతము మున్నగువినోదములును జరుగును.

... ...

హైదరాబాదునగరములో టైఫాయిడ్ జ్వరాలు ప్రారంభమైనవి-అందుచేత పౌరులు ఆట్టిజ్వరాలుతగిలినవారికి వెంటనే హెల్తుఆఫీసరుకు తెలియజేయవలెను-లేదా టెలిఫోను నంబరు ౨౧౩౨ ద్వారా పైఅధికారికి తెలుపవలెను- టీకాలుతీసుకొనవలెను-అని ప్రభుత్వమువారు తెలుపుచున్నారు.

... ...

మహబూబనగరుజిల్లా ప్రక్కనిజిల్లాయగు రాయచూరులో నికొన్ని తాలూకాలలో కలరావ్యాపించియున్నందున నారాయణపేట గోవిందంగ స్వామిజాతర కేవలం స్థానికము గాజరుగును-ఇతరప్రాంతాలవారు అచ్చటికిపోగూడదని ప్రభుత్వమువారు తెలుపుచున్నారు.

... ...

క్రిప్సు ప్రణాళికపై కాంగ్రెసు కార్యసమితి నిర్ణయము.

క్రిప్సుగారిసూచనలను నిరాకరించుచు కాంగ్రెసు కార్యసమితిచేసినతీర్మానము ఈక్రిందివిధముగానున్నది:—

ఇండియావిషయమై బ్రిటిషుయుద్ధమంత్రివర్గము వారు గావించినసూచనలను, వాటికిసర్ స్టాఫర్డు క్రిప్సుగారివివరణమును కార్యసమితివారుశ్రద్ధతో సమగ్రముగాఆలోచించియున్నారు. స్థితిగతులు విషమమగుటచేత ఈసూచనలు అఖిలవిమర్శనకు గావింపబడెను. స్వాతంత్ర్యముకావలెనను భారతీయులకోర్కెను ఈసూచన లెంతవరకంగీకరించుచున్నవను విషయమునుబట్టిమాత్రమేగాక, అంతకంటెముఖ్యముగ ఇప్పటిగొప్పయుపద్రవసమయములో ప్రపంచమునంతటినావరించి భారతదేశమునుకూడ భయముకలిగించుచున్న విపత్తునుండి నమ్మకముగ తప్పించుకొనుటకీసూచనలెంతవరకు తోడ్పడుచున్నవను దానినిబట్టికూడ వీటినిగురించిఆలోచించవలెను.

"భారతదేశప్రజలు ప్రపంచములో అభివృద్ధి కష్టులతోచేరుదురనియు, ఇప్పుడుదయించిన క్రొత్తసమస్యలను పరిష్కరించుటకును క్రొత్తభారములను వహించుటకును బాధ్యతనుగైకొనగలరని యీయుద్ధప్రారంభమునుండియు కాంగ్రెసువారుచెప్పుచుండిరి. ఇట్లుచేయుటకీలగుటకు తగిన అవకాశములు కలిగింపవలెననికోరుచుండిరి. భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగుచో యిట్టిఅవకాశములుగలుగునని వారుచెప్పుచుండిరి. ప్రస్తుతసమయమున తామస్వతంత్రులముగా నున్నామని గ్రహించుటవల్ల ప్రజలకుఉత్సాహముకలిగి, వారు కార్యాచరణకుగడంగుదురు. పసిఫిక్ లో యుద్ధము ప్రారంభమైన తరువాతజరిగినగత అఖిలభారతకాంగ్రెసుపరిషత్తులో ఈక్రిందివిధముగా తెలుపబడెను.

"భారతదేశము స్వతంత్రముగా నున్నప్పుడే జాతీయపద్ధతులపై దేశరక్షణబాధ్యతను నిర్వహించి, యుద్ధమువలన నుత్పన్నమగుగొప్పసమస్యలనెదుర్కొనగలుగును."

"బ్రిటిషుయుద్ధమంత్రివర్గ సూచనలుముఖ్యముగా, యుద్ధానంతరస్థితిగతులకుసంబంధియున్నవి. అనిశ్చితమగు భవిష్యత్కాలమున భారతదేశప్రజలకు స్వయంనిర్ణయాధికారమొసంగు సిద్ధాంతమును యుద్ధమంత్రివర్గమువారు అంగీకరించుచున్నారు, కానిదీనికి అనేకషరతులుసుమిసపోయింపులును నేర్పడినందుకు కార్యసమితివారు విచారపడుచున్నారు. భారతదేశస్వాతంత్ర్యమునకును, ఏకత్వమునకును భంగముకలిగించుషరతులు, ప్రజాప్రతినిధిప్రభుత్వమునకు భంగముకలిగించుషరతులు వానిలోనసేకముకలవు. రాజ్యాంగ నిర్మాణము గావించుసంస్థలో ప్రజాప్రతినిధులు కానివారుండుటచేత, ప్రజలకుగల స్వయంనిర్ణయాధికారమునకు భంగముకలుగుచున్నది. భారతప్రజలందరు నిర్ద్వంద్వముగాస్వాతంత్ర్యముకోరిరి. సంపూర్ణస్వాతంత్ర్యముతప్ప మరేప్రతిపత్తియు తమకు అంగీకారముకాదని కాంగ్రెస్ వారు అనేకసార్లు చెప్పియుండిరి. ముందుభారతదేశమునకు స్వాతంత్ర్యముజ్ఞభించునను అర్థము సూచనలలో నుండవచ్చును. కానిదానిలోనున్న షరతులువలనను మిసపోయింపులవలనను స్వాతంత్ర్యము కేవలము చేతిబీరకాయయంతటిది కావచ్చును.

"౯ కోట్లసంస్థానప్రజలను రెండు తమాత్రము పరిగణింపకుండుటయు, సంస్థానాధీశులు యిష్టమువచ్చినట్లు అమ్ముకొనదగినవస్తువులనవలె వారిని పరిగణించుటయు, ప్రజాప్రతినిధిప్రభుత్వసిద్ధాంతమునకును స్వయంనిర్ణయసూత్రమునకును విరుద్ధము. రాజ్యాంగమును నిర్మించుసంస్థలో సంస్థానముల ప్రాతినిధ్యము జనసంఖ్యననుసరించియుండగా, తమప్రతినిధులనుపంపుటకు సంస్థానప్రజలకు అధికారములేదు. తమకుసంబంధించిన విషయములలో నిర్ణయములు జరుగుచుండగా సలహాచెప్పుటకవకాశమువారికిలేదు. ఇట్టిసంస్థానములు అనేకవిధముల భారతస్వాతంత్ర్యమునకు ఆటంకములుగా నుండవచ్చును. విదేశీయుల అధికారమునకు ఈసంస్థానములుఆశ్రయమై యుండవచ్చును. ఈసంస్థానములలో విదేశసైన్యములుండు నవకాశము కలదనియునుండుటచేత, సంస్థానప్రజలస్వాతంత్ర్యమునకు మాత్రమేగాక, తక్కినభారతదేశస్వాతంత్ర్యమునకుకూడ శాశ్వతముగా కీడుపురుగుసైయుండవచ్చును.

"భారతదేశయూనియనులో రాష్ట్రములు చేరకుండవుండవచ్చునను విపరీతసిద్ధాంతమును ముందుగానంగీకరించుటవల్ల భారతదేశైకమత్యమునకు భంగము వాటిల్లుటమాత్రమేగాక, రాష్ట్రములలోగూడ అంతఃకలహములు వృద్ధియైసంస్థానములు భారతదేశయూనియనులోచేరుటకు ప్రతిబంధకములు కావచ్చును.

భారతకాంగ్రెసువారు మొదటినుండియు ఐకమత్యమును, స్వపరిపాలనమును కోరుచున్నారు ఇప్పుడుఅన్నిదేశాలవారున్ను ప్రపంచప్రభుత్వ సమాఖ్యనేర్పరచవలెనని కోరుచున్నారు- ఇటువంటప్పుడు ఇండియాప్రజలలో ఏకీభావమునకు భంగముకలుగుట చాలాప్రమాదకరము.

అయినప్పటికిని భారతదేశయూనియనులో చేరుటకు యేరాష్ట్రమువారైనను అంగీకరించనియెడల వారిని నిర్బంధింపవలెనని కాంగ్రెసుకార్య సంఘమువారుకోరరు. అందువల్ల దేశములోవున్న అన్నిజాతులవారును అధికమైన ఐకమత్యముతో కలిసివుండుటకు తగినపరిస్థితులను దేశములోకలుగజేయుటకు గట్టిప్రయత్నముచేయవలెను. ఈ రీతిగాప్రజలందరిలోను జాతీయభావము కలుగవలెను. కనుక ఇష్టములేనివారు భారతదేశయూనియనులో చేరులాగు వారిని నిర్బంధించవలసిన ఆవశ్యకత కలుగకుండ అనేకాశలిచ్చే క్రొత్తసమస్యలను చేయదగిన క్రొత్తమార్పులను బ్రిటిషు ప్రభుత్వమువారి విధానములో యిప్పుడు చేయగూడదు, కేంద్రములో అధికసామర్థ్యముగల జాతీయప్రభుత్వముండవలెను. కేంద్రప్రభుత్వాధికారమునకు భంగముకలుగనిపద్ధతిని ప్రతిరాష్ట్రములోను సంపూర్ణస్వపరిపాలనము వుండవలెను.

"ఇప్పుడుప్రకటించినవిధానముప్రకారం ఇండియాలో కేంద్రమైనయూనియను యేర్పడినవెంటనే దానిలోనుండివిడిపోవుటకు రాష్ట్రాలకన్నిటికిని హక్కుయేర్పడుచున్నది. దీనివల్ల ప్రజలలో ఐకమత్యము, సద్భావములు కలుగుటకువీలుండదు. వివాదములుచాలా అధికమగును.

"ముస్లిములీగువారిని తృప్తిపరచుటకై బ్రిటిషు ప్రభుత్వమువారీలాటి సూచనను చేసిరనతోచును. దీనివల్లదేశములో అసంఖ్యాకములైన యూనియనులేర్పడును. వీటికి పరస్పరవివాదములు చాలాఅధికమగును, ప్రధానసమస్యనుగురించి శ్రద్ధగా ఆలోచించవీలులేకుండపోవును. ఇప్పుడు యీసూచనలనే సంఘాలవారుకూడా ప్రత్యేకయూనియనులను కోరుదురు.

"మనమిప్పుడు ప్రస్తుతము ఏర్పడ్డసమస్యలను గురించి మాత్రములోచించవలెను- యుద్ధానంతరసమస్యలలో ప్రస్తుతసమస్యలకు సంబంధించినవాటినిగురించి మాత్రమేమనమిపుడు ఆలోచించవలెను- కాంగ్రెసుకార్యసంఘమువారు దీని అత్యధికమైన ప్రాముఖ్యమునిచ్చినారు- దీనిని గురించి కార్యసంఘమువారు ప్రజలకందరికిని నమ్మకముగా సలహాచెప్పుచుండిరి- ప్రస్తుతము కేంద్రములో జాతీయప్రభుత్వము నేర్పరుచు విషయమున యీవిధానములో నిర్ణయముగా యేమియు వ్రాయలేదు- దేశరక్షణశాఖనుఇండియాకు వశపరుచవీలులేదనియుఇపుడుఇండియాలో అమలులోవున్న రాజ్యాంగవిధానములో ఏ యేమైనను మార్పులేదనియు వారుచెప్పినారు- ఈయుద్ధసమయములో అను భారతీయునికి వశపరచనిచో భారతప్రభుత్వమును భారతీయులకు వశపరచుటకాబోదనియు, స్వతంత్రులవలెనివారు భావమునుఅనుభవించవలెనియు యుద్ధముగిసేవరకు ఇండియాకు స్వాతంత్ర్యము లభించదనియు, ఇండియాలోస్వపరిపాలన మేర్పడదనియు బ్రిటిషుప్రభుత్వమువారు స్పష్టముగా చెప్పినట్లైనది.

"వెంటనేఇండియాలో సంపూర్ణ బాధ్యతాయుతప్రభుత్వము యేర్పడుట ముఖ్యావసరము. ఇటువంటిప్రభుత్వముయేర్పడినగాని తీవ్రమైనసమయములో దేశరక్షణమునకుపూనుకొనజాలరు. దేశరక్షణబాధ్యత భారతీయులకువశపరచవలెను. ఇప్పుడైననుసరే దీనికిబ్రిటిషుప్రభుత్వము వారంగీకరించినయెడల భారతీయులందరును అత్యధికమైనఉత్సాహముతో దేశరక్షణకుపూనుకొనుటకిప్పుడుమేముఅప్పుడుసారి మీకు తెలియజేయుచున్నాము- ఇప్పుడు ఇండియాప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములను గౌరవించుచు తప్పక దేశరక్షణబాధ్యతను వహించుటకుతగిన సామర్థ్యము కలిగినవారు భారతీయులే. ప్రజాబలముతో భారతప్రజాప్రతినిధులు మాత్రమే యుద్ధకాలములో శ్రేష్ఠమగు రక్షణకలుగజేయగలుగుదురు. అందు వెంటనే దేశానికిసంపూర్ణస్వాతంత్ర్యము లభించవలెను- కేంద్రములో సంపూర్ణాధికారముగల జాతీయప్రభుత్వము ఏర్పడవలెను- ఈవిధానము ప్రకారం యిదిరెండూకూడా జరుగవు. కనుక మేమీవిధానము బలపరచుటకు వీలులేదు."

ఆర్యసమాజమువారు స్థాపించిన విమానవాడి రక్షణవ్యయంకేకదళమును ఏ-ఆర్-పి-అధికారిపరీక్షించి వారికికొన్నిసలహాలను చెప్పిరి

... ...

పండిత వినాయకరావుగారు అంతర్జాతీయ ఆర్యసమాజలీగునకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు.

... ...

మదరాసునుండి 3 లక్షలు వెడలిపోయిరి

మదరాసు, ఏప్రిల్ ౧౫:-

మదరాసునుండి గత ఒకరోజులలో సుమారు 3లక్షలమందిప్రజలు వెడలిపోయిరి. సెంట్రలునుండి ఎగ్మూరునుండిరి, స్పెషలు రైళ్లు ప్రతిదినము పోవుచున్నవి. కచ్చేరీలు ప్రతిరోజు అలక్ష్యంగా చ్చుచున్నవి.

మతత్రయాచార్య జయంతి

ఏప్రెల్ ౨౨-తేది వైశాఖశు॥౭బుధవారము, సాయంత్రం ౫గంటలకు సీతారాంబాగు సత్రము వీధిలోనున్న శ్రీనివాస గ్రంథాలయమునందు మతత్రయాచార్య జయంతిమహోత్సవమును ప్రసిద్ధపండితులుపన్యసింపగలరు.

షహిబజార్ గుత్తాదారుల చర్యలు

(స్వ.వి.) మహబూబునగరం ౧౮-౪-౪౨

ఈ గ్రామములో ప్రతిశనివారము సంతజరుగును. గ్రామమునకు పశ్చిమమునందు ఒక మార్కెటు మాంసవిక్రయశాలయొక్క ఆవరణములో ఏర్పాటైయుండెను. అచ్చటివిధగ్రామములనుండివచ్చుబట్టలవ్యాపారులు గొంగళుల వ్యాపారులు, కిల్లీగడ్డ, ఉప్పు, మిరపకాయమొదలగువివిధవస్తువ్యాపారులు, కూరగాయలు, మామిడికాయలు మొదలగువ్యాపారులందరుమార్కెటు కట్టబడిన స్థలములో తమవిక్రయానికి పెట్టబడినవస్తువులను వాకుండుటకై అరకంపౌండులో కట్టబడిన షెడ్డులో జాగ్రతపరచుకొనుచుండిరి. ఇప్పుడు సర్కారువారిపాతచోటులో మార్కెటుఏర్పాటు చేసి సంతఅచ్చట సాగించవలయునని లోకల్ ఫండువారు ప్రయత్నము చేయుచున్నారు. కానిఅచ్చట దొడ్డిచేయుటకు తగ్గ కాలములో అమ్ముటకు తెచ్చిన వస్తువులను జాగ్రతపరచుకొనుటకు ఏలాటి షెడ్డులుకాని మార్కెటునిర్మాణముకాని చేయలేదు. నిన్న సాయంత్రము ౫గం॥ నుండి ఒక అర్ధగంట వరకు ప్రచండవర్షము కురిసెను. సంతదినమగుటచే అంతయు లోకల్ ఫండువారిబలవంతమున పాతస్థలములో జరుగుచున్నది. చిన్న దుకాణదారుల కష్టమింతింతయనిచెప్పవలదు. వారు తెచ్చిన వస్తువులన్నియు తడిసెను. వాటినితీసుకపోయి భద్రపరచుటకై పాతమార్కెటుకుపరుగెత్తుచుండగా లోకల్ ఫండువారు బెదిరించుచు పాతమార్కెటుకు రానివ్వకుండిరి.

ఒక తూకముల గుత్తేదారు, పోలీసుపటేలు గతసంవత్సరమేగాక ఈసంవత్సరము కూడ తూకములు ఈసంవత్సరపు సెంబరు చేయుచున్నారు కాని రాణదుకాణములలో తూకములు చేసిరి. మార్కెటులో ప్రతివ్యాపారివద్ద నాలుగి దోకుమారు ౩-అణాలు కూలుచేసినారు. పైవారి ప్రతిబాటలు కలవాటు చేసిన దాని చూచి ఈ రీతిగా గుత్తేదారులతో కూడకలిసి పోలీసుపటేలు సర్కారు నియమించిన దానికన్న రెండణాలు ఎక్కువ గీసి కొనినారు.

తహబజారుగుత్తేదారు, పాలు, నెయ్యి అమ్మువారితో కూడ చిట్టికావలయునని బాధపెట్టి ఒకఅణా అంతకు ఎక్కువగా చిట్టిఖర్చుకు వసూలు చేయుచున్నారు.

బహిరంగ సభ

ఇక్కట యుద్ధపు బాంబులనుండి తప్పించుకొనుటకై తగుఏర్పాట్లుగావించుటకు హిందూమహాసభీయులు కలిసి కొలిపి శత్రువు నెదిరించుటకును శాంతిభద్రతలకొలను ఏర్పాటు చేయుటకును శ్రీ షాఖలీగారి అధ్యక్షతలో బహిరంగసభజరుగబడెను. హిందూమహాసభీయనాయకులందరు ఆహ్వానింపబడిరి. హిందువుల దిక్కునుండి శ్రీ నారాయణరావు పవార్ గారును మహమ్మదీయుల దిక్కునుండి మునసోద్దీన్ గారిని ఈ జిల్లా స్థానికులకై ఏర్పాట్లు ప్రజల అంగీకారము తో ఎన్నుకొనిరి. సభసాయంత్రము ౫ గంటలకు చెప్పబడి ౬గం॥లకు ప్రారంభింపబడెను. అర్ధగంటలోపల సమాజాగ్నత సభ జరుపబడెను. ఈ రాత్రి సభ ౯గం॥లకు మొదలు పెట్టబడి రాత్రి ౧౧ గంటలకు ముగిసెను. మొదట [౫౦౦] జనము దినమందర సమావేశమునకు [౨౦౦] లుండెను.

పశువ్యాధి

(ఓ-వి-)

తా॥ అరమూరులో చేరిన ఉహ సాహెత్రూరు గ్రామమున సుమారు నెలరోజులక్రితము పశువులకు వ్యాధులు వ్యాపించెను. ఈ విషయమై లోకలు వైద్యాలయమునకు తెలియజేయబడెను. వెంటనే చికిత్సకులు వచ్చిరి. కాని వారికి సమయమునకు ఔషధములు సప్లయిలేనందున చాలగేదెలు చచ్చిన వి. తరువాత వారికి ఔషధములు వచ్చినవి. ఇద్దరు డాక్టరులు ఒకరోజున పశువు అన్నిటికిని టీకాలు తీసిరి. క్రమక్రమముగా రోగము తగ్గినవి. కొన్ని రోజులు పాలుమజ్జిగమున్న గునవిదోయక ప్రజలు చాల యిబ్బందిపడిరి.

ఇదియిట్లుండ గోరుముట్టు పైరోక టిపోటు అని కట్టుపుర్గాదు ౫ తేదిన ఈ గ్రామ పరిసరములలోను చుట్టుపట్ల ౫, ౬ గ్రామములందును రాళ్ళవాన పడినది. దానిమూలమున పైరులు పాడైపోయినవి. చాల నష్టములిగెను. దీనిపరిణామము ముందెట్లుజరుగునో తెలియదు.

విద్యాభివృద్ధిసభలకు సెలవులేదు

(ఓ-వి-) బాహ్మణపల్లి, ౯-౪-౪౨ఫ.

౮-౪-౪౨ తేదిన యెదులాబాద్ గ్రామములో విద్యాభివృద్ధిసభ కానున్నదని నాకు ఆహ్వానమంపిరి. నేను సభకు అక్కడికి వెళ్ళగా ప్రభుత్వమువారు అనుమతియ్యలేదని అక్కడి కార్యకర్తయగు శ్రీ సుదర్శనము గారు నాతో తెలిపిరి. ప్రభుత్వపు తాకీదు యీక్రింది విధములకు అంగీకారముతో ఉన్నదనిరి. ఈ కాలమందు సభలకు అనుమతిదరఖాస్తు పెట్టుకొనవలెను

గుండువలెను అనుమతించరు. పోలీసువారి అభిప్రాయము తీసుకొని యొసయునని. అక్కడికి అమీనుగారు కూడ విశ్వసించియుండిరి. అమీనుగారు అక్కడి కార్యకర్తలతో మీ సమావేశమునకు అనుమతి కోరలేదు, సమావేశము జరుపవద్దని సెలవిచ్చిన తర్వాత కార్యకర్త అనుమతి లభించి నేను మొదట సమావేశము జరుపవద్దని ఉత్తరము చెప్పియుంటిని. విజ్ఞప్తియున్న భోజనపు రోజునవచ్చును, నేను యేమియు అటంకపరచనని జ్ఞాపించిరి. కార్యకర్తలు అనుమతిలేనిది జరుపమని తెలిపిరి. నియమావళి ప్రకారము (అలీఫ్) ఫారము పంపినను పరిశోధించకుండ మొదట తెల్పనందులకు యేమి కారణమో,

సిరిసిల్ల తాలూకా వార్తలు

(స్వ వి.) లక్ష్మీపురము, ౧-౪-౪౨ఫ.

రాళ్ల వర్షము

గతవారములో ఈ తాలూకాలో అంతట వివిధ గ్రామాలలో విపరీతముగ రాళ్లు పడి పంట పైర్లు పూర్తిగా చెడినవి. ౪-౪-౪౨ నాడు మరిమడ్ల, గర్జనపల్లి, వనపల్లి, తాటిపల్లి మొదలగు అరణ్యప్రదేశ గ్రామాలలో పెద్దవర్షము కురిసి చేనుమందు ముందు రాళ్లు కురిసి వడ్లన్నియు రాలిగడ్డిమిగిలినది. రైతులు విపరీతముగ ఏడ్చుచున్నారు.

౫-౪-౪౨ నాడు సనుగుల, బండపల్లి, మల్యాల, చెందుర్తి, తిమ్మాపురము, మూడపల్లి, మద్దిపల్లి మొదలగు గ్రామాలలో రాళ్లు కురిసి చేసిపంట పూర్తిగా చెడిపోయినది. ౬-౪-౪౨ నాడు సిరిసిల్లలో మానాల, మల్లారెడ్డిపేట, ధర్మారము, లక్ష్మీపురము, నాచవరము, చేర్యాల, జగిత్యాల, కోరుట్ల మొదలగు గ్రామాలలో రాళ్లు కురిసి చాలపైర్లు విపరీతముగ నష్టపడినవి.

ఎల్లారెడ్డి గారి కేసు

౯-౪-౪౨ఫ. నాడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి గారికేసు విచారణ జరుగవలసియుండెను. సైరదికార్ సర్కారుకు ముందుగారి నిమిత్తమై పయనించి ఒక్క మాట మాట్లాడబోవుచరకే కడుపులో విపరీతమైన నొప్పి కలిగి పడిపోయిరి. పాపము! ఇటువంటి నొప్పి వారి జన్మలో లేదట. చూడవచ్చినవారందరు ఆశ్చర్యముతో చూచుచు పలువిధముల వాదుకొనిరి. శ్రీ ఎం. కె. రావుగారు నగరమునుంచి వచ్చి వాదించుచున్నారు. కేసు విచారణకు ౨౨-౪-౪౨ తేదిన వాయిదా వేయబడినది. శ్రీ ఎం. కె. రావుగారి వాదనవినుటకు పెక్కుజనులు వచ్చియుండిరి. తిరిగి వచ్చే పేషీపై కండోపతండములుగా రైతులు రానిశ్చయించుకున్నారు.

పత్రికాప్రతినిధుల సభలో _సర్ స్టాఫర్డుక్రిప్సుప్రకటన

ఏప్రిల్ ౧౧ వ తేదిన పత్రికా ప్రతినిధులసభలో బ్రిటిషుప్రభుత్వసూచనలను తాను ఉపసంహరించుకొన్నట్లును, యిప్పుడు తాను ఈదేశమునకు రాకముందున్న పరిస్థితియే నిలిచియున్నట్లును సర్ స్టాఫర్డుక్రిప్సు గారు ప్రకటించిరి.

వారిట్లు చెప్పిరి:- "బ్రిటిషుప్రభుత్వసూచనలపై యిప్పటికే అన్ని ప్రధాన పక్షములవారును, మరియు ఇతరులునుపంపిన ప్రత్యుత్తరములు నాకు చేరినవి.

వీటిఫలితంగా నేను, యీసూచనలనంగీకరించ తప్పదు-అభిప్రాయమున్నట్లు ప్రకటనచేసి ప్రయోజనము లేదని బ్రిటిషుప్రభుత్వమునకు సలహాయీయవలసి వచ్చినందుకు విచారముగలుగుచున్నది- అందుచేత ఈచిత్తుసూచనల నుపసంహరించవలసినది-నేనిక్కడికి రాకముందేపరిస్థితియుండెనో మరల ఆస్థితిలో నేయున్నాము_

పూర్తిగా ఆపరిస్థితిలో నేయున్నామని చెప్పలేము కదా'

ఈచర్చలు రాయబారాలు ఉభయులకు మిత్రభావముతో జరిపితిమి. ప్రస్తుతము ఎవరి అభిప్రాయములు వారివిగానేవుండి తేర్చబడినను అందువలన నేమా ద్రోహము గాని ద్వేషముగాని కలుగలేదు-

ఒక్కొక్క సారి చర్చలలో వాదాలలో ఒడంబడికయొంతవరకు విస్తరింపగలదో చూడము_భారత దేశముభవిష్యత్తునందు స్వాతంత్ర్యమును బడయవలెననేవిషయమున ఒడంబడిక చాలముఖ్యమైనది_

చర్చలుపూర్తి అయినవి- అవిచరిత్రలో కలిసిపోయినవి భవిష్యత్తునందు వాటివలనచక్కని విస్పష్టముగు ప్రోత్సాహముండగలదు_ కాని, వర్తమాన భవిష్యత్తులు చాలక్లిష్టముగనున్నవి_వానిని ఎదుర్కొనవలెను,

భారతదేశమును ప్రేమించువారందరును యథాశక్తి సహాయము చేయవలెను- అసహాయము చర్చలతో నువిభేదములతో నుగలుగదు_భిన్నభిన్న దృక్పథములుగలవారందరును ఏకమైఒకటిగా యీ ఐక్యమునదోడ్పడవలెను_

అదిమీరు యేపార్టీకి చెందినా, యేమతమునకు చెందినా యుద్ధమునకు సహాయముచేయగలరు-మేము సాధ్యమైనంతవరకు ఒకఒడంబడికకు రాబ్రయత్నించితిమి-కాని ప్రయోజనము లేకపోయెను- అందుకు ఎవ్వరికైనను దానివంతయు నేనే భరించవలెను-అవిధంగానైనా భారతదేశమునకు రక్షణను కానరేము గాని చెరాలను.

బ్రిటనుతనచేతనైనంతసహాయము చేయును-అమెరికా చేయగలిగినదంతయు చేయుచున్నది_ఇంతియాహృదయపూర్తిగా దేశరక్షణకు, చైనాయు ఇతరదేశములకుగల్గిన మహాఘోరములు తమ ప్రజలనువీక్షలనుగలుగకుండునట్లును సర్వప్రయత్నము చేయవలెను.

మీరు నాకుతోడ్పడినందుకు వందనములు మీరు భారతదేశమునకుఅన్యాయము చేయుదానికిని ఇతో కృతజ్ఞతాభివందనము అర్పించెదను.

క్రిప్సు రాయబారాలపై తెర తొలగింపు

రాష్ట్రపతి ఆజాద్ గారి వివరణ

సర్ స్టాఫర్డుక్రిప్సుగారితో తనరాయబారాలను గూర్చి కొన్నిరహస్యాలను బయలుపెట్టుచు కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా ఆజాదుగారు ఏప్రిల్ ౧౧ వ తేదిన పత్రికాసమావేశంలో తాను మొదటిసారి క్రిప్సు గారినికలిసికొన్నప్పుడు మూడుప్రధాన సమస్యలమీద నొక్కి మాట్లాడితినని, వారిట్లు చెప్పిరి:-

"మొదటిసి-చిత్తుప్రకటనలో ఇండియా సమస్య పరిష్కారానికి చేయబడిన సూచనలవల్ల క్రొత్త చిక్కులుబయలుదేరగలవు-ఈయుద్ధసమయంలో బ్రిటిష్ప్రభుత్వము ఇండియాకుక్రొత్త ఉత్తేజము కలిగించి, సర్ స్టాఫర్డుక్రిప్సుగారివంటివ్యక్తిని ఇక్కడికి పంపుచున్నప్పుడు బ్రిటనుతనఅధికారాలను ఇండియాకుఇచ్చివేయుదలచుకొన్నట్లు స్పష్టముగా ఒక ప్రకటనచేయవలసినది. అప్పుడుమన ప్రణాళిక ఏకగ్రీవముగా తయారుచేయవలసినదిగా సర్ స్టాఫర్డు క్రిప్సుగారు అన్నిపార్టీలను కోరియుండవచ్చును- మేముఆప్రణాళికను తయారుచేయలేకపోతే అప్పుడుపూర్తిగా మమ్ములను నిందించియుండవచ్చును.

"సర్ క్రిప్సుగారు జవాబిచ్చుచు చిత్తుప్రకటనలోని మొదటిభాగముమీద యుద్ధమంత్రివర్గమంతా ఏకీభవించియున్నదనియు, ఇదొకప్రధానసూత్రాన్ని తెలుపుచున్నదనియు అనిరి- అన్నిపార్టీలవారీక్షణమైనను ఒడంబడికకురాగల అవకాశాలు ఇవ్వబడినవనిరి.

"ప్రతిపాదనలను అందజేసినతర్వాత పార్టీలలో ఏకాభిప్రాయముకుదురుటలో చిక్కులుండునని నేను క్రిప్సుగారికి తెలియజేసినాను-

"రెండవది- చిత్తుప్రకటనలో భవిష్యత్తుకు ఎక్కువప్రాముఖ్యమీయబడినది-ప్రస్తుతమును గురించిఎక్కువలేదు-ఇప్పటిపద్ధతిమారవలెనని ఇండియాకోరుచున్నది- వర్తమానానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏవిధంగాఉండునో చెప్పక ఏమీఉండదో చెప్పుచున్నవి-కాంగ్రెసుకుసంబంధించినంతమట్టుకు ఈప్రతిపాదనలనుఅంగీకరించవీలులేదని క్రిప్సుగారితో నేనుచెప్పినాను- "యుద్ధముఇండియాకు ప్రమాదకరమైనంతదగ్గరపడినది. కాని దేశానికై ప్రాణాలుఅర్పించగల ఎందరో భారతీయులహృదయాలలో చీకటిఅలముకున్నది- ఈహృదయాలలో దేశాభిమానజ్యోతినితిరిగివెలిగించగల మన ప్రశ్నాన్ని ఎట్లుకేకత్తించవలెననువిషయాన్ని మనమందరము ఆలోచించవలెనని క్రిప్సుగారితో అన్నాను.

"ముందేదోయిస్తామని వాగ్దానాలుఇచ్చినంతమాత్రాన దీనినిర్వహించలేము- తమదేశములోనేను తాము స్వాతంత్ర్యమనుభవించుచున్నామనియు, తమస్వాతంత్ర్యాన్ని, తమదేశాన్ని తాముకాపాడుచున్నామనియు భావమును ప్రజలకు కలిగింపవలెను.

"సంపూర్ణవిశ్వాసంతో మాట్లాడుచు, సర్ స్టాఫర్డుగారు నాకిట్లు చెప్పిరి-చిత్తుప్రకటనలోని (ఈ) ఆనేభాగములో రక్షణశాఖతప్ప సంపూర్ణస్వాతంత్ర్యము, రాజ్యాధికారమును ఇచ్చుట కీలుపులు గలవు.

"దేశమంతా యీసమయంలో యుద్ధంసాగుచున్నంతకాలము రక్షణశాఖతనకు కావలెననికోరుచున్నదని నేనుచెప్పినాను.రక్షణసమస్యలవల్ల నీవిలుపరిపాలనఅంతరించినది-రక్షణశాఖను ప్రత్యేకముగానిర్వహించ వీలుపోయింది మట అనగా ఇండియాకువచ్చుచున్నావన్న అధికారాలన్నిటినీ మీరేఉంచుకున్నారన్నమాట.

"సర్వసేనాని విధులను సంబంధించినవాటి నేమినహాయించుదురు" అని సర్ స్టాఫర్డుగారు హామీయిచ్చిరి- "మిగతసంభాషణంతయు ఈప్రత్యేకసమస్యమీదనే సాగినది.

"భారతరాజకీయ సమస్యను ఎత్తుకున్నప్పుడు మతసమస్యలు ఎక్కడో ఒకచోట వచ్చితీరును- వీటినిపరిష్కరించవలెనని నేను హెచ్చరించినాను-ముఖ్యరాజకీయసమస్య పరిష్కారమైనవెంటనే,మతసమస్యలను, ఇతరసమస్యలను తృప్తికరముయినపరిష్కారాన్ని కలిగించేభారముమాదని నేను పూచీయిచ్చితిని, మాకు సంతృప్తికరముయిన పరిష్కారము కనుగని నేను సంపూర్ణవిశ్వాసముతో నొక్కిచెప్పితిని.

"సర్ స్టాఫర్డుక్రిప్సుగారు సంపూర్ణంగానాతో ఏకీభవించెను-ఇండియాను లోకపూర్వము యుద్ధమంత్రివర్గానికి సరిగాయీవిషయాన్నే నేనుచెప్పినానుఅని వారనిరి.

"దీనివల్ల చిత్తుప్రకటనలో ప్రస్తుతాన్ని గూర్చికనిపించనిభావముపోవకట్టిఁది అందువల్ల దీనినిపరిశీలించుటకు కార్యసమితిని సమావేశపరచ నిశ్చయించినాను.

కానిముఖ్యవిషయాలనుగూర్చి చర్చలుసంప్రదింపులుసాగినకొలది క్రిప్సుతో సాగించిన మొదటిసంభాషణలో నాకుకలిగినభావము క్రమక్రమముగాజారిపోయినది, కడపటిసారి ఏప్రిల్ ౯ వ తేదినవారినినేనుకలిసినప్పుడు మొదటిభావముతిశ్చేషముగాఅంతరించినది."

జనరల్ వేవెల్ గారితో తన సంభాషణలను గురించి మౌలానాఆజాద్ గారుఇట్లుచెప్పినారు:-

"రక్షణశాఖను భారతీయసభ్యునికి మార్చుటవల్ల సాంకేతికముగా ఏర్పడేచిక్కులను గురించి సర్ స్టాఫర్డుక్రిప్సుగారు పదేపదేచెప్పుట ప్రారంభించెను. మేము సర్వసేనానివేవెల్ ను కలుసుకొని ఈవిషయమైసంప్రతించుటమంచిదనిక్రిప్సుగారు సలహాయిచ్చిరి. ఎందుచేతనంటేరక్షణశాఖకు సంబంధించిన సాంకేతికవివరాలను జనరల్ వేవెల్ గారుబాగుగావివరించిచెప్పగలడని క్రిప్సుగారు తెలియజేసిరి. ఐతేఇందులో వింతఏమిటంటే ప్రధానసేనానితో మేము మాట్లాడినంతసేపూ (ఈసంభాషణలో ఇతరసైనికోద్యోగులుకూడా పాల్గొన్నారు)రక్షణశాఖను మార్చడంలోగల సాంకేతికములగుచిక్కులనుగురించి వీరు ఒక్కమాటైననుచెప్పిన పాపానపోలేదు. చర్చలంతయు రాజకీయ దృక్పథంలోనే నడిచినది-

"మేము రాజకీయధురంధరులతో మాట్లాడుచున్నామనిపించినది. కాని సైనికనిపుణునితో మాట్లాడుచున్నట్లుకనిపించలేదు,

ఈచర్చలలోమహాత్ముడుఎంతవరకు పాల్గొన్నాడన్నవిషయములో కొన్నిపత్రికలు ఊహలలో పడినవి. ఈవిషయమైనాకూడా స్పష్టపరచుటఅవసరమని నాఅభిప్రాయము. ఏయుద్ధములోనైనను పాల్గొనువిషయంలో మహాత్ముని అభిప్రాయాలు ఏమిటో అందరికి తెలిసినవే, కార్యసమితినిర్ణయాలుమహాత్ముని అభిప్రాయాలనుబట్టి మారినవనుటలో ఏమాత్రముసత్యములేదు. ఏనిర్ణయాలకైనను వచ్చుటకు కార్యసమితికి సర్వాధికారాలువున్నవనికూడా మహాత్ముడు తెలియజేసెను. కార్యసమితిజరిపిన ప్రథమసమావేశములో పాల్గొనుటకు మహాత్ముడుఇష్టపడలేదు. ఏకోజుకారోనా బలవంతముమీదనే మహాత్ముడు కార్యసమితికిహాజరయ్యెను. పర్యవసానముగా నేను బలవంతపెట్టినను ప్రయోజనములేకపోయినది"

"నేనువిన్నచెప్పినవిషయాన్నే తిరిగి ఈరోజు చెప్పదలచుచున్నాను. కార్యసమితి ఏకగ్రీవముగా ఈనిర్ణయానికివచ్చినది,

"మనముహృదయపూర్వకంగా వాంఛించిన ఆశయము నెరవేరకపోవుట చాలా విచారపడవలసినవిషయము ఐతే ఈచర్చలన్నీ స్నేహపూర్ణవాతావరణంలోనే నడచినవని నేనుఅంగీకరించుచున్నాను- తీవ్రాభిప్రాయభేదాలు ఏర్పడినప్పటికి తద్వారాలఅప్పుడప్పుడు తీవ్రవాగ్వాదాలు చెలరేగినప్పటికి మేమూ సర్ స్టాఫర్డుక్రిప్సుగారును మిత్రులమాదిరిగా వీడ్కోలుచెప్పుకొన్నాము, చివరకు సంభాషణలు హృదయపూర్వకముగానే నడిచినవి.

ఆజాద్ క్రిప్సుగారల ఉత్తర ప్రత్యుత్తరములు

కాంగ్రెసుకార్యసమితినిర్ణయముపై క్రిప్సుగారి సమాధానము

కాంగ్రెసు కార్యసమితి నిర్ణయమును క్రిప్సు గారికి పంపించుచు అజాదు గారు వ్రాసిన లేఖ గత సంచికలో ప్రకటించబడినది- ఇపుడు దానికి క్రిప్సు గారు వ్రాసిన సమాధానము ప్రకటించబడు చున్నది. అసమాధానమిట్లున్నది;

"కాంగ్రెసు కార్యసమితి బ్రిటిషు ప్రభుత్వము వారి చిత్తుప్రకటనను నిరాకరించినట్లు తెలుపుచు … నాటి మీ లేఖ నాకు చేరినది. నాకు … కలిగినది.

మీరు పంపించిన మీ కార్యసమితివారి మొదటి తీర్మానములో కచ్చినఅంశములనుగురించి నేనిపు డేమియు చెప్పను-ఎందుకనగా మీనిర్ణయమునకు అవికారణములుకావని వివరమే- దేశరక్షణ మంత్రిని,యుద్ధమంత్రియగు ప్రధానసేనానిని మనస్థి విధులపంపకమునుగురించి మీరు ఎక్కువగా వ్రాసినారు. అవిషయమునుగురించిమాత్రమే చర్చించ వలసిన అవసరములేదు. ఈసంపుటములో భారతదేశములో యుద్ధము చేయుచుండు సేనల అధిపతియగు ప్రధానసేనానిలో బడియుండు జనరల్ … మిలిటరీ కార్యదర్శి విధులు … అనేకములు రాజుకు వారికి వాస్తవము గా సంబంధించినవిధులలో చేరకయుండు విధుల న్నియు దేశరక్షణమంత్రికి యివ్వబడినవి-

దేశరక్షణకు చెందినకొన్ని భాగములోని ఈవిధు లుమాత్రమే గాక, అవిషయానికి సంబంధించిన తక్కినఅన్ని విషయాలుగూడ త్రైప్రాయాగారిసమి తిలో సభ్యులైనభారతీయ పరినిధులకివ్వబడెనని గూడ సూచింపబడినది- అవిషయాలలో కొన్ని ఉదాహరణార్థము ఈకిందచెప్పబడినవి:-

దేశీయాంగశాఖ,దేశములోశాంతి,పోలీసు,శర ణాగతులు మున్నగువాటికి సంబంధించినవిషయ ములు

రాకపోకశాఖ; రైలుబాటలు,రోడ్లు,బందు వులు మున్నగునవి.

ఆర్థికశాఖ;భారతదేశములో యుద్ధమునకుసం బంధించిన ఆర్థికవ్యవహారములు

సామ్రాగ్రిసరఫరా శాఖ; అన్నిసేనలకు కావలసి నసామగ్రిసరుకులు,మందుసామగ్రి-

ప్రకటన మరియు దేశీయశాఖ: ప్రచారము ప్రకటనమున్నగునవి-

పౌరరక్షణశాఖ,విమానాలదాడులనుండి జను లను రక్షించుట మున్నగుపౌరరక్షణమంతయు,

శాసననిర్మాణశాఖ, సరుకులను,ఆజ్ఞలు,

కార్మికశాఖ; మనుష్యులు.

దేశరక్షణశాఖ; భారతీయ సైన్యముల పరిపాలన మున్నగునవి-

ప్రధానసేనానికప్పగించిన భారతదేశరక్షణ కాలరక్షణభారమునకు ఉపద్రవములేకుండ ఈ భారతీయప్రతినిధులకు దేశరక్షణకార్యభార మువిప్పుటకై ఇంతకంటె ఎక్కువ చేయుటకు వీలు లేదు. భారతదేశమునకు మిత్రమండలి వారలు ప్రవేశ మును చేయవలసియుండును. కనుక యుద్ధకార్య ములన్నిటిలో ఒక్కదిక్కునుండి ఆజ్ఞలు పోవుట చాలముఖ్యమైయుండుటచే ఈ దేశరక్షణమును ఈ సార్వభౌమప్రభుత్వముయొక్క మంత్రిమండలి యొక్క బాధ్యతగానుండవలెను, ఇదిమీ రెరిగియేయున్నారు.

"బ్రిటిషుప్రభుత్వములో చేరుటకు మీరునిరా కరించుటకు చెప్పినవాస్తవకారణము బ్రిటిషుప్ర భుత్వమువారు కోరిన ప్రకారము భారతీయప్ర జలమీరాలోకరించుటకు చాలినట్లులేదనుట.

"మీరు రెండవసూచనచేసినారు- ఒకటి రాజ్యాంగమును ఇపుడుసవరింపవలెనని. ఈవి షయములోమీరీసూచనను/సూచనలుమీకు చేరి నతర్వాత మారుమాటాడుట, వివ్వరా … సారిగాచేసినిబంధనను మీ అదృష్టికి చేదలచుచు న్నాను-మరియు కొన్ని కాలమునుగురించి నేను తక్కినవారలలో ఎవరెవరితో చర్చించితినో వార లందరును యుద్ధమధ్యములో యిప్పుడీసమయము వంటిసమయములో అట్టి శాసనసంబంధమగుమా ర్పుచేసినగాని ఆచరణలో సాధ్యముకాదని ఒప్పుకొ నిరి.

"రెండవది నిజమైనజాతీయప్రభుత్వము నేర్పా టుచేయవలెననియు, అదిసంపూర్ణాధికారముగల క్యాబినెటుప్రభుత్వముగానుండవలెననియు మీరు సూచించితిరి.

"రాజ్యాంగములో చాలముఖ్యమైన మార్పుల నుఎక్కువగాచేయుననిది ఇదిసాధ్యముకాదని మీరు గ్రహించవచ్చును.

అట్టిపద్ధతిని ఇప్పటిపరిస్థితులలో సత్వరమాయ ముగప్రవేశపెట్టినచో, నామినేటుచేయబడిన క్యా బినెటు (అధికసంఖ్యాకులముగల రాజకీయసంస్థ చే నామినేటుచేయబడినవారు) కెవరుకును బాధ్యతలేనిబాధ్యముగాక వాస్తవములో అధికసంఖ్యాక పక్షమునకు … అధికారమగును.

"ఈసూచనను భారతదేశములోని అల్పసం ఖ్యాకవర్గములన్నియు నిరాకరించినవి. ఎందుక నగా ఈసూచనచే ఆ వర్గములన్నియు కాబినెటు లో శాశ్వతమైనట్టియు, నిరంకుశమైనట్టియు అధి కసంఖ్యాకవర్గమునకులోబడియుండవలసియుండు ను. అంతేగాక ఇది ఈఅల్పసంఖ్యాకులహక్కు-ల నురక్షించెదమని సార్వభౌమప్రభుత్వమువారు ఇ దివరలో నిచ్చియున్న వాగ్దానమునకు అనుగుణమై నదిగనుండదు.

"భారతదేశమువంటి అగాధవర్గవిభేదములుగల దేశములో శాశ్వతమైనట్టి అధికసంఖ్యాక ప్రభుత్వము సాధ్యముకాదు.

"దీనివలనుండి, భారతీయజనులు తమ క్రొత్త రాజ్యాంగమును నిర్మించుకొను వరకును,సార్వభౌ మప్రభుత్వము తామెవరెవరికి వాగ్దానములను చేసి యున్నదో ఆయా తెగలవారలందరిమీద తమవిధు లను నెరవేర్చవలసియున్నది.

"రాజ్యాంగములో సంపూర్ణమైనమార్పొకటి చేయవలెనేగాని, సార్వభౌమ ప్రభుత్వసూచనలు సాధ్యమైనదానివంతయు ఇచ్చివేసినవి- రాజ్యాం గములో సంపూర్ణమైనమార్పు నేటిపరిస్థితులలో ఆచరణసాధ్యముకాదని అందరును ఒప్పుకొనియే యున్నారు.

"కాబట్టి నేను, సార్వభౌమప్రభుత్వమువా రును తమచేతనైనవిధానమెల్ల శత్రువుతో పోరాట ము మీకార్యసమితిమిక్కిలిగా కోరుచున్నదని ఒప్పుకొనుచున్నను, మీకార్యసమితి సద్భావము తో సూచించినపరకుమై యుద్ధప్రయత్నములో చేరజాలకపోయినందుకు విచారపడుచున్నాను- భారతదేశప్రజలలో అన్నితెగలవారలకును, శాఖ లవారలకును ఐకమత్యమునుకూర్చగలదీసరకుతో"

… …

మేము నేటికే ఇండియా దేశ పరిపాలనవిషయము లోను రక్షణ విషయములోను బాధ్యతవంతను వహించుటకు సిద్ధముగాయున్నాము- నిజమైనఅధి కారమును. శాశ్వతమువరపరచినదేగాని, స్వీకరిం చజాలము.

"దేశరక్షణవిషయములో దేశరక్షణమంత్రికిని ప్రధానసేనానికిని అధికారమును పంచిపెట్టడము నుగురించి జాబితాను పంపవలసినదని మేము మిమ్ములనుకోరియున్నాము. మీరువాటిని మాకు పంపలేదు. ఇదివరకు దేశరక్షణమంత్రికిగల అధికా రములేయుటమైగూడ దేశరక్షణమంత్రి కియ్యబడు నని[…] మేముమీకిదివరకే తెలియజేసియు న్నాము- యుద్ధముతో ప్రత్యక్షముగానో, పరో క్షముగానో సంబంధముగల కొన్నివిషయములు యితరశాఖలవారి పరిపాలనక్రింద వుండునని మా వద్ద నిన్నమీరువ్రాసినారు- మీరుపంపిన మొదటి జాబితాలోని అధికారములుమాత్రమే దేశరక్షణ మంత్రికివుండునని యిప్పుడు స్పష్టమయినది.

"ప్రధానసేనానికి న్యాయముగా వుండవలసిన అధికారాలలో కొన్నిటిని దేశరక్షణ మంత్రికి వశపరచవలెనని మేమెన్నడును మీకువ్రాసియుం డలేదు. ప్రధానసేనానియుద్ధమంత్రిగావుండవలె ను, వారికిమరికొన్ని అధికారాలు కూడా వుండవ లెననికూడా మేముమీకువ్రాసినాము భారతదేశ రక్షణమునుగురించి మీ అభిప్రాయములకున్ను బ్రిటిషుప్రభుత్వమువారి అభిప్రాయములకున్ను చా లాభేదమున్నట్లుకనబడుచున్నది- దేశరక్షణము పూర్వాజాతీయప్రభుత్వమువారివశములో నేవుండ వలెను. ఇ దియాలో స్త్రీలుపురుషులు అందరు యుద్ధకార్యాలలో పాల్గొనవలెనని జాతీయప్ర భుత్వమువారు ప్రజలనందరిని కోరవలెను. మే ముమాదేశీయులనే విశ్వసించ గోరుచున్నాము. వారందరునుపూర్తిగానమ్మకముంచుచున్నవారము. మే ముకోరుచున్నాము. భారతీయులమీద బ్రిటిషు వారికి … లేదు. భారతీయు లకునిజమైనఅధికారమునియ్యుట బ్రిటిషువారి కింతమాత్రమునిష్టములేదు- ప్రజలసహాకార ముపూర్తిగా లభించినగానియుద్ధకార్యములు సరి గాజరుగవనిప్రభుత్వమువారిప్పుడుగూడ సరిగా గ్రహించియుండలేదు. ప్రజలసహాయముచేసినచో బ్రిటిషుప్రభుత్వమువారు భారతదేశరక్షణవిషయ ములో తమవిధినిసరిగానెరవేర్చజాలరని మీరు తెలుసుకోవలెను.

"యుద్ధసమయములో ఇదివరకున్న రాజకీయ విభాగములమార్పుగూడదని మేముఒప్పుకున్నట్లుమీరు వ్రాసినారు, మేముఒప్పుకొనియుండలేదు. మేముదీని నిగురించి … మీతో సంభాషించివున్నా ము. మీరిట్లు … బాటలో … మేమునుదల … వ్రాయవలసివచ్చినది

[మిగతా … చూడుడు]

కేవల్ రామ్స్

అతి చౌక అమ్మకము

10 ఏప్రిల్ నుండి 15 దినములు మాత్రమే

శ్రీ కేవల్ రాంగారినుండి వచ్చిన ఎక్స్ ప్రెస్ టెలిగ్రాం యిది

C.B.

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT

X QI 14/43 HYDERABAD … C … 17

KEWALRAMS KINGSWAY SU

START CLEARANCE SALE REDUCE PRICE NEARLY

COST & TRY CLEAR ALL GOODS

12/42 BY 133 …

గాజుదేవిధము ధరలన్నీ కొనబడి ఖరీదుకు తగ్గించబడింది

—

యింత తగ్గుదరలలో యికముందు ఎన్నడూ దొరకజాలవు

యీతరుణమును పోగొట్టుకొనకుడు

ప్రతిదినము ఉదయం గం. 6 నుండి సాయంకాలము 6 గంటల వరకు

ఆశాభంగము పొందక త్వరగా దయచేయండి

కేవల్ రామ్స్ కింగ్స్ వే హైదరాబాదు

Khon & Sons

ప్రకటన గాదు దక్కన్

ఇంకపవాలుముగా అందరి. ౧౪౪౮ చేయుటయేమనగా, … జిల్లా తాలూకా సం॥ర చేరిన … గ్రామములో … భూస్వాములుగన్ని … యున్న యిల్లును, తాలూకా సిద్దిపేట కు చేరిన … గోండి గ్రామ వాస్తవ్యు … పానము … కులకు తెలుపుచు మాకు తెలియకుండ అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారు … ని తెలియుచున్నది కాని ఆయింటిపై ఇ ఇంకలా రికివవిధమైన హక్కు లేదు. కనుక ఎవరైనను వారి ను ఆయింటిని వారినుండికొన్నను, లేక … హాకపెట్టుకొన్నను చెల్లకపోవుటయేగాక … అందువల్ల మాకు కల్గునష్టములకు బాధ్యులగుదురని హెచ్చరించు చున్నాము … పైయింటికిహద్దులు, పూర్వరహా … పడమర రాచకొండనారాయణ గా … యిల్లు, ఉత్తరము: రాచకొండరంగయ్య గారియిల్లు, దక్షిణ: రహదారి.

రాచకొండ … ఈ … చెల్లింపబడినతరువాత … 18-4-42 …

రాచకొం… విశ్వనాథంగార్లు

రాష్ట్ర శ్రీవైష్ణవ మహాసభ

(స్వ.వి.) [illegible]

[illegible]

ఎన్నికలు

[illegible]

చందాదారులకు మనవి

[illegible]

స్త్రీహూనిరసన

[illegible]

అతిరికామధ్యవర్తిత్వమును కాంగ్రెసుకోరలేదు

[illegible]

స్థానిక వార్తలు

[illegible]

...

[illegible]

వారమునకొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనలు

[illegible]

2 తెంపుకొనుట కడుగుండి.

[illegible]

మనుచూచి ఆనందించుడు.

టాంకో కొబ్బెరనూనె షాంపూ మీ తెంపుకొని అను మృదుపరచును, గట్టిపరచును, పెరుగనిచ్చు ను, ఎల్లప్పుడువాడుడు. అన్ని గొప్పఅంగళ్ళలో దొరకును.

టాంకో కొబ్బెరనూనె షాంపూ

టాంకో సేల్సుడిపో కింగు వె సికింద్రాబాదు ద

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడు [illegible]

విమానదాడి రక్షణగూర్చి ఉపన్యాసము

[illegible] 21, 23, 25 [illegible]

[illegible]

సి. రంగమ్మ ఓబల్ రెడ్డి.

[illegible] సికింద్రాబాదు [illegible]

S.O.S. No. 189/1942 189

లింగా అనంతలక్ష్మి: ... వాది

ఎదిరి

శైలాన విశ్వనాథం: ... ప్రతివాది

నోటీసు

సికింద్రాబాదు వెంకటేశ్వర [illegible] మార్లవీధి నెం. 6825 గల యింటి యొక్క రాయవాలీ రు. 45-0-0 వాది వాదిపైన దావాదాఖలుచేసెను వాడికి సమను నిమిత్తం ది.16-6 వాయిదా పడినది. గాన పై తేదీ: 11 గంటలకు హాజరై ఆక్షేపణ జేయనియెడల అతని పరోక్షమున కాగలదు.

(బై ఆర్డరు)

బి. నరహరి శాస్త్రి

వాది తరఫు వ.

సికింద్రాబాదు

ది. 16 - 4 - 1942

జి రఘునాథ్ మల్

బ్యాంకర్

ఆబిడ్ రోడ్డు హైదరాబాదు దక్కన్

అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు వరవడిగు పద్ధతులలో జరుపబడును.

బ్రాంచీలు:— [illegible] సికింద్రాబాదు


[illegible]

బలహీనమైన బిడ్డలకు

[illegible]

బాలామృతము

పుష్టియును, బలమును



ఆరోగ్యము నిచ్చును

మెహధ్వంసిని

శరీరమునుండి మానవుని దేహమునకు [illegible] ఈ మెహధ్వంసిని [illegible] నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చు ను. [illegible]

పెద్దసీసా 1 కి రు. 4-0-0

మీడియం „ 2-4-0

చిన్నసీసా „ 1-4-0

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, [illegible]

ఏజంట్లు:-పి. వెంకటస్వామి అండ్ సన్సు,

ఇంపీరియల్ పోష్టాఫీసు ఎదుట, హైదరాబాదు దక్కన్

లక్ష్మీస్టోర్సు సికింద్రాబాదు [illegible] ఎదుట, సికింద్రాబాదు.

బి. సి. పి. డబ్ల్యు.

సిరప్ :: రసము

చల్లదనము కలుగజేసి

సుఖమిచ్చు పానీయములు

బెంగాల్ కెమికల్

కలకత్తా :: బొంబాయి

ఏజంట్సు ఓరియంటల్ డ్రగ్ ఏజన్సీ

యూసఫ్ బిల్డింగ్, ఆబిడ్ రోడ్డు

హైదరాబాదు-దక్కన్

